తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
28 ఆగస్టు 2026




# వేగం క్షణికానందం.. జీవితం అనంత శోకం

- **సిద్దిపేట జిల్లాలో యువత రాష్ డ్రైవింగ్ తో పెరిగిన ప్రమాదాలు**
- **కనీస అవగాహన లేక మృత్యువాత పడుతున్న యువత**
- **యువతకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం,పోలీస్ శాఖ పైన ఉంది**

**నంగునూరు ఆగష్టు 27(జనంసాక్షి):**
రోడ్డుపై బైక్ ఇంజిన్ శబ్దం పెరగగానే, మీటర్ ముల్లు 100 దాటగానే ఒంట్లో ప్రవహించే అడ్రినలిన్ కిక్ నేటి యువతకు ఓ అద్భుతమైన అనుభూతిని ఇస్తుండవచ్చు. కానీ, ఆ క్షణికానందం వెనుక ఎన్ని కుటుంబాల కన్నీళ్లు, ఎంతటి ప్రాణనష్టం దాగి ఉందో ఆలోచిస్తున్నారా? నేటితరం యువతలో 'రాష్ డ్రైవింగ్' (అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్) ఒక ఫ్యాషన్‌గా, సోషల్ మీడియా రీల్స్ కోసం చేసే విన్యాసంగా మారిపోతోంది.
రోడ్లు సైన్స్ ప్రయోగాలు కావు.. విన్యాసాలకు అడ్డా కావు!పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా ప్రధాన రహదారులపై యువకులు బైక్‌లపై విన్యాసాలు, ట్రిపుల్ రైడింగ్, జిగ్‌జాగ్ డ్రైవింగ్‌లతో చెలరేగిపోతున్నారు. మద్యం మత్తులో కారు లేదా బైక్ వేగం పెంచడం, రేసింగ్‌లకు దిగడం నిత్యకృత్యమైంది. రోడ్డు నిబంధనలను ఉల్లంఘించడమే "హీరోయిజం" అని భావించే మైండ్ సెట్ ప్రమాదకర స్థాయికి చేరింది.

**మారణహోమానికి ప్రధాన కారణాలు:-**
1.సోషల్ మీడియా క్రేజ్: ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ రీల్స్‌లో లైకులు, వ్యూస్ కోసం అతివేగంతో డ్రైవింగ్ చేస్తూ వీడియోలు తీయడం.
2.స్నేహితుల ఒత్తిడి, స్నేహితుల ముందు తక్కువ కాకూడదనే ఉద్దేశంతో వేగాన్ని పెంచడం.
3.మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు చేతికి ఇవ్వడం.
4.హెల్మెట్, సీట్‌బెల్ట్ నిర్లక్ష్యం: రక్షణ కవచాలు ధరించకపోవడం వల్ల చిన్న ప్రమాదాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయి.
5.బాధితులు కేవలం డ్రైవర్లే కాదు!
రాష్ డ్రైవింగ్ చేసే యువకులు తమ ప్రాణాలను ప్రమాదంలో పడేసుకోవడమే కాకుండా, రోడ్డుపై వెళ్లే అమాయక బాటసారులను,




ఇతర వాహనదారులను బలితీసుకుంటున్నారు. ఒక సారి ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఆసరా కోల్పోయి వీధిన పడుతోంది. నూరేళ్ల భవిష్యత్తు ఉన్న ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల్లో క్షణాల్లో కనుమరుగవుతుంటే తల్లిదండ్రుల కడుపుకోత వర్ణనాతీతం.
మార్పు ఎక్కడ రావాలి? తల్లిదండ్రుల బాధ్యత వయస్సు రాకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. వాహనం ఇచ్చినా వారి ప్రవర్తనపై నిఘా ఉంచాలి.

**పోలీస్ శాఖ కఠినమైన చట్టాల అమలు చేయాలి...**
రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్‌లకు భారీ జరిమానాలతో పాటు లైసెన్స్ రద్దు చేయడం, జైలు శిక్ష విధించేలా చర్యలు కఠినతరం చేయాలి.
**స్వయంచాలక అవగాహన:** "వేగం రోడ్డుపై చూపేది కాదు.. రేసింగ్ ట్రాక్‌లపై చూపేది" అనే స్పృహ యువతలో కలగాలి. మీ బైక్ వేగం కన్నా మీ కుటుంబం మీపై పెట్టుకున్న ఆశలు చాలా పెద్దవి. కొన్ని నిమిషాల ముందస్తు చేరిక కోసం జీవితాన్నే ముగించుకోవద్దు. "స్లోగా వెళ్దాం. సేఫ్‌గా చేరుకుందాం!"

# కలెక్టర్‌కు రాఖీలు కట్టిన సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు



మిగతా 12లో..

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి):** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ విద్యార్థినీ, విద్యార్థులు గురువారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కలెక్టర్‌కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు రాఖీలు కడుతున్న సమయంలో కలెక్టర్ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. వారు చదువుతున్న తరగతులు, విద్యాభ్యాసం, ఆసక్తులు, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని ప్రోత్సహించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, ఆసక్తి ఉన్న రంగంలో పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, మంచి నడవడితో విద్య పట్ల అంకితభావంతో పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.

## రావి ఆకుపై అన్నాచెల్లెళ్ల అనుబంధం... ఆకట్టుకుంటున్న రాఖీ ప్రత్యేక లీఫ్ ఆర్ట్...



**నారాయణఖేడ్: ఆగస్టు 27 (జనంసాక్షి):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన ప్రేమ, ఆత్మీయతను ప్రతిబింబించేలా నారాయణఖేడ్‌కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్ వినూత్నమైన రావి ఆకు కటింగ్ ఆర్ట్‌ను రూపొందించారు.
రావి ఆకును ఎంతో నైపుణ్యంతో చేతితో కట్ చేస్తూ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని అందంగా మలిచారు. ఆకుపై అన్నయ్య, చెల్లెలి చిత్రాలతో పాటు రాఖీ పౌర్ణమి అనే అక్షరాలను సైతం ఆకులోనే కళాత్మకంగా రూపొందించారు. పక్కనే ప్రత్యేకంగా రాఖీ ఆకృతిని కూడా రూపొందించడం ఈ కళాకృతికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. సహజమైన రావి ఆకుపై ఇంత సున్నితంగా అన్నాచెల్లెళ్ల బంధాన్ని ప్రతిబింబించేలా కళను ఆవిష్కరించడం పలువురిని ఆకట్టుకుంటోంది. రాఖీ పండుగ సందర్భంగా ప్రేమకు ప్రతీకగా నిలిచే ఈ లీఫ్ ఆర్ట్ ప్రత్యేకమైన కానుకగా నిలుస్తుందని శివకుమార్ తెలిపారు.

మిగతా 12లో..

# అన్నా చెల్లెళ్ల ఆత్మీయ పండుగకు ముస్తాబైన పాలమూరు

- **రాఖీలతో కళకళలాడుతున్న మహబూబ్‌నగర్**



**మహబూబ్ నగర్, బ్యూరో ఆగస్టు 27 (జనంసాక్షి):**
రాఖీ పండుగ (రక్షా బంధన్) నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సందడి నెలకొంది. రాఖీ పండుగ కావడంతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి.
అన్న-చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ కోసం జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. మహబూబ్‌నగర్‌లోని ప్రధాన బజార్, చౌరస్తా, మార్కెట్ ప్రాంతాల్లో రాఖీల అమ్మకాలు జోరందుకున్నాయి. రూ.10 నుంచి రూ.500 వరకు వివిధ డిజైన్లలో రాఖీలు మార్కెట్లోకి వచ్చాయి.
పిల్లల కోసం కార్టూన్ రాఖీలు, మగవారి కోసం రుద్రాక్ష రాఖీలు, స్టోన్ వర్క్ రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. చెల్లెళ్లు తమ అన్నల కోసం రాఖీలతో పాటు మిఠాయిలు, గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు.
స్వీట్ షాపులు, బట్టల షాపులు, గిఫ్ట్ సెంటర్లలో రద్దీ నెలకొంది. పోస్టల్ శాఖ ద్వారా దూర ప్రాంతాల్లో ఉన్న అన్నలకు రాఖీలు పంపేందుకు సోదరీమణులు ఆసక్తి చూపుతున్నారు.రద్దీ దృష్ట్యా మార్కెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీసులు తెలిపారు.

# మద్దూరు కార్యాలయాల్లో కలెక్టర్ ప్రియాంక ఆకస్మిక తనిఖీలు

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి):** మద్దూరు మున్సిపాలిటీ, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలును పరిశీలించారు.
**మున్సిపాలిటీ కార్యాలయంలో:** సిబ్బంది క్యాడర్ స్ట్రెంగ్త్, ఖాళీల వివరాలను తెలుసుకున్న కలెక్టర్, వార్డుల వారీగా ఆసరా, ఒంటరి మహిళా పింఛన్ల దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును తెలుసుకున్నారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యం, సాధించిన ప్రగతి, ఇతర ఆదాయ వనరులపై కమిషనర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.
**తహసీల్దార్ కార్యాలయంలో:** భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, రోజువారీ రిజిస్ట్రేషన్ల సంఖ్య, ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.
**ఎంపీడీవో కార్యాలయంలో:** ఉపాధి హామీ పనులు, జలసిరి, మస్టర్ నిర్వహణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, బుష్ క్లియరెన్స్, మెటీరియల్ కాంపోనెంట్ పనులు, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన సెల్ఫ్ వర్క్ తదితర అంశాలపై సమీక్షించారు. వీబీజీ రామ్‌జీ అమలుతో ఉపాధి పనుల్లో వచ్చిన మార్పులు, పురోగతిని తెలుసుకున్నారు.



**పాఠశాల, అంగన్‌వాడీ సందర్శన:** బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు, సౌకర్యాలను పరిశీలించారు. ఆరుగురు ఉపాధ్యాయుల్లో ఒకేరోజు ముగ్గురు, హెచ్‌ఎంతో సహా సెలవులో ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల సంఖ్య, నిర్వహణ, సమయపాలన, పౌష్టికాహారంపై వివరాలు తెలుసుకున్నారు. టీచర్ లేకపోవడంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సరస్వతీ, కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ మహేష్, ఎంపీడీవో భార్గవ్ పాల్గొన్నారు.

# కరస్‌గుత్తిలో భూ రీసర్వేను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్

**నాగలిగిద్ద, ఆగస్టు 27 (జనంసాక్షి):** నాగలిగిద్ద మండలం కరస్‌గుత్తి గ్రామాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సందర్శించి భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, రీసర్వేకు సంబంధించిన వివరాలు, రికార్డులను పరిశీలించారు. భూముల వివరాలను పక్కాగా నమోదు చేసి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సర్వే సందర్భంగా వచ్చే అభ్యంతరాలను పరిశీలించి, వాటిని సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.
భూ రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు చేపట్టాలని, సాంకేతికతను వినియోగించి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామస్థులకు రీసర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న కలెక్టర్, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఆదేశించారు.



కలెక్టర్ పర్యటనలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, నాగలిగిద్ద తహసీల్దార్ సంగ్రాం రెడ్డి, మండల విద్యాధికారి మన్మథ కిషోర్, ఎంపీడీవో మహేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ సంగ్రాం రెడ్డి రీసర్వే పురోగతికి సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

# అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇండ్లు



- పాల్కంపల్లిలో ఇంద్రమ్మ గృహప్రవేశం
- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి

**మునిపల్లి, ఆగస్టు 27(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మునిపల్లి మండలంలోని పాల్కంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారు గొల్ల సునీత గృహప్రవేశ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి , మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, సీనియర్ నాయకులు సంగన్న, సుధాకర్, పాల్కంపల్లి సర్పంచ్ వీరేశం, ఉపసర్పంచ్ ఆనంద్, గోపులారం సర్పంచ్ మల్లేశం, మక్సూద్ పటేల్, కమ్మంపల్లి మాజీ సర్పంచ్ గుడ్డు పటేల్, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి



**కంది, ఆగస్టు 27 (జనంసాక్షి):** పటాన్‌చెరువు నుంచి సదాశివపేటకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న 68 ఏళ్ల నారాయణ గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. పటాన్‌చెరువుకు చెందిన చెట్ల రాజశేఖర్ గౌడ్ తండ్రి నారాయణ గౌడ్ (68) గురువారం ఉదయం ద్విచక్ర వాహనం (టీఎస్ 15 ఈక్యూ 3847)పై సదాశివపేటకు బయలుదేరారు. ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఐఐటీ అండర్ బ్రిడ్జి వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన లారీ (టీజీ 08 టీ 3158) ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నారాయణ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# వైభవంగా నెక్కొండ బోన మైసమ్మ బోనాలు



**జడ్చర్ల, ఆగస్టు 27 (జనంసాక్షి):**
జడ్చర్ల మండలం నెక్కొండ గ్రామంలో గురువారం బోన మైసమ్మ బోనాల పండుగను వైభవంగా, అట్టహాసంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, భక్తుల ఊరేగింపులతో ఊరంతా పండగ వాతావరణంతో మిన్నంటింది. అమ్మవారి దయాకటాక్షాలతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించినట్లు సర్పంచ్ తెలిపారు. వేడుకల్లో గ్రామ వార్డు సభ్యులు మల్లేష్, బెల్లం వెంకటయ్య, ఎల్లయ్య, తారకమ్మ, లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ శాంతయ్యలతో పాటు గ్రామ పెద్దలు షాజీ, బన్సీలాల్, బైండ్ల నరసింహ, రమేష్, కాటేమోని శీను తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పేదలకు అండగా స్మార్ట్ రేషన్ కార్డులు




**కొల్చారం, ఆగస్టు 27 (జనంసాక్షి):**
కొల్చారం మండలంలోని ఏటిగడ్డ మాందాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ విమలమ్మ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని లబ్ధిదారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజా గౌడ్, జీపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

**నారాయణపేట, ఆగస్టు 27(జనంసాక్షి):**
అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించా రు. ఈ పవిత్రమైన రాఖీ బంధం ద్వారా విద్యార్థులలో సోదరభావం, ప్రేమ, బాధ్యత వంటి సద్గుణాలు పెంపొందుతాయనీ వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఎస్ఎస్ కార్య కర్తలు, బజరంగ్దళ్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కదం తొక్కిన ఉద్యోగులు



**గద్వాల, ఆగస్టు 27(జనంసాక్షి):**
తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు కదం తొక్కారు.
తెలంగాణ జాయింట్ ఎంప్లాయిస్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఉద్యోగుల సమస్యలు అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏలు, హెల్త్ కార్డులు, పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు

- ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని సూచన

**కోహెడ, ఆగస్టు 27 (జనంసాక్షి):** మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజు అనగా 29-8-2026 ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం కోహిడ నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణయ్య గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన లోన్లు కోసం అప్లై చేసిన అభ్యర్థులు అందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాల్సిందిగా ఆయన సూచించారు. కులం సర్టిఫికెట్ ,రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, అలాగే భూమి పాసుబుక్కు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్‌లు తీసుకొని ఇంటర్వ్యూకు రావలసిందిగా ఎంపిడిఓ కోరారు.

# ప్రజా సేవలో రమేష్.. నేనున్నానంటూ భరోసా..

- మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం








**రేగోడు, ఆగస్టు 27 (జనంసాక్షి):** రేగోడ్ మండల పరిధిలోని తాటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, 8వ వార్డు సభ్యుడు కుమ్మరి రమేష్ ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తుకుంటూ ప్రజా సేవలో నేనున్నానంటూ భరోసానిస్తూ ముందుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గురువారం సిందోల్, టి.లింగంపల్లి గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం సొంత ఖర్చుతో ఒక్కో గ్రామానికి 25 చొప్పున మొత్తం 50 సిమెంటు బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా తాటిపల్లికి చెందిన దండు బేతయ్య మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ప్రజల అవసరాలకు తనవంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న రమేష్‌ను స్థానికులు అభినందిస్తున్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

- స్పోర్ట్స్ దుస్తులను బహుకరించిన పేరోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి



**కొల్చారం, ఆగస్ట్ 27 (జనంసాక్షి):** కొల్చారం మండల పరిధిలోని ఏటిగడ్డ మందాపూర్ మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పేరోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి స్పోర్ట్స్ దుస్తులు భహూకరించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరోళ్ల విమలమ్మ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం మండల విద్యాధికారి ఉమారాణి సర్పంచ్ విమలమ్మ గోపాల్ రెడ్డినీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉమారాణి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు సర్పంచ్ స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయని పేర్కొంటూ అభినందనలు తెలిపారు.

# పేదలకు అండగా స్మార్ట్ రేషన్ కార్డులు

- గ్రామ సర్పంచ్ పేరోళ్ళ విమలమ్మ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో..




**కొల్చారం, ఆగస్టు 27 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని ఏటిగడ్డ మాందాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ పేరోళ్ళ విమలమ్మ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, జీపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్లకు 200 ఎల్ఈడి లైట్లు




**శివ్వంపేట ఆగస్ట్ 27 (జనంసాక్షి):**
శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి 200 విద్యుత్ దీపాలు (ఎల్ఈడీ లైట్లు) కావాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజా నరసింహను కోరగానే ఆయన వేను వెంటనే స్పందించి గ్రామానికి 200 ఎల్ఈడీ లైట్లను ఇప్పించడం జరిగిందని గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంధకారాన్ని నిర్మూలించడానికి అడగగానే కాదనకుండా కరెంటు లైట్లు ఇప్పించారని, అదేవిధంగా మంత్రి మా గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కొండంత అండగా నిలుస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహకు, అలాగే యువ నాయకులు బొమ్మిడాల శంకర్‌కు, అదేవిధంగా వీరుపాక్ష ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాన్యానికి పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి, పంచాయితీ పాలకవర్గం, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## టాపర్లకు పోటీ పరీక్షల స్టడీమెటీరియల్ పంపిణీ




**మల్దకల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎంపీసీ గ్రూపులోని టాప్ 5 మెంబర్స్ కు బహుమతిగా పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ పంపిణీ ప్రిన్సిపాల్ శ్రీలతరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రధానం చేసిన చేసిన స్టడీ మెటీరియల్ చదువు వైపు ప్రేరేపించడానికి,రాబోయే పోటీ పరీక్షలకు సన్నదం కావడానికి చాలా ఉపయోగపడుతుందని సూచించారు. 3000 రూపాయలు విలువ చేసే స్టడీ మెటీరియల్లు బహుమతులుగా ప్రధానం చేసిన కళాశాల గణిత అధ్యాపకురాలు మాధురిని ప్రిన్సిపల్ అధ్యాపకులు అభినందించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించడం ద్వారా కళాశాలకు అధ్యాపకులకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రఖ్యాతలు తెస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నరసింహులు, గోవర్ధన్ శెట్టి, శ్రీకాంత్, రాఘవేంద్ర, సుధాకర్, రంగస్వామి, ఇష్తికర్, కమలహాసన్ అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్లేపల్లిలో ఓటరు సవరణపై ఓటరు గ్రామసభ



**బెజ్జంకి, ఆగస్టు 27 (జనంసాక్షి):** మండలంలోని కళ్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ బిగుల్లా మోహన ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఓటరు గ్రామసభ నిర్వహించారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఉన్న ఓటర్లు తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.కొత్త ఓటరు నమోదుకు ఫారం-6,తొలగింపునకు ఫారం-7,వివరాల సవరణకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినీత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఆకుల రాకేష్, వార్డు సభ్యులు పబ్బతి విజయ,మంకాళి మోహన్,నిషాని అనిల్, మంకాళి మిథున్, కోరుకొప్పుల పార్వతి రంజిత్, బుర్ర పద్మ, ఒగ్గు కానుకయ్య, వేదిరే రాజయ్య, బూత్‌స్థాయి అధికారులు అనురాధ, భూలక్ష్మి,కవిత,గ్రామ సహాయకులు చేరిత, అశ్విని, ఆశా కార్యకర్త కవితతో పాటు గ్రామ పెద్దలు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుల్లారెడ్డి సార్ కుటుంబాన్ని పరామర్శించిన తన్నీరు శరత్ రావు



**బెజ్జంకి, ఆగస్టు 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పుల్లారెడ్డి సార్ కుటుంబ సభ్యులను గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తన్నీరు శరత్ రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులను ఓదార్చి,వారి బాధలో తాము భాగస్వాములమని ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.పరామర్శ కార్యక్రమం లో బెజ్జంకి ఉప సర్పంచ్ దుమాల మహేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి రమేష్,వార్డు సభ్యులు తిప్పారపు మహేష్,పొట్లపల్లి శివ, బీఆర్ఎస్ నాయకులు పుర్మ జగన్, కల్లూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## హులిగరా గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మునిపల్లి, ఆగస్టు 27(జనంసాక్షి):** మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు రాయికోడ్ మండలం హులిగరా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పటేల్, బస్వరాజ్ పటేల్, మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో షరీఫ్, స్థానిక సర్పంచ్ నర్సింలు యాదవ్, సర్పంచులు, నాయకులు సతీష్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యానికేతన్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు




**బెజ్జంకి,ఆగస్టు 27(జనంసాక్షి):** మండలంలోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు గురువారం ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ప్రేమ, ఆప్యాయత, ఐక్యత, సోదరభావం వంటి విలువలను చాటుతూ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. విద్యార్థుల సందడితో పాఠశాల ప్రాంగణం ఉత్సాహ భరితంగా మారింది.

కార్యక్రమంలో కరస్పాండెంట్ బోనాల పద్మ, ప్రిన్సిపాల్ నీరజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు బీఎల్ఏలు సహకరించాలి

- **టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు**



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియలో భాగంగా నియమితులైన బీఎల్ఓలు (బూత్ లెవల్ అధికారులు) బీఎల్ఏల (బూత్ లెవల్ ఏజెంట్లు)తో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను చేపడుతున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు తెలిపారు. బీఎల్ఓలు జారీ చేసిన నోటీసుల ఆధారంగా ఓటరు జాబితాలో పేర్లు, వివరాల్లో ఏవైనా తప్పులు దొర్లినట్లయితే వాటిని సరిచేసేలా బీఎల్ఏలు ఓటర్లకు సహకరించాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి నియమితులైన బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు విధిగా సమావేశమై ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. అలాగే దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు కూడా సమాచారం అందించి, అవసరమైన గుర్తింపు పత్రాలను (ఐడెంటిటీ ప్రూఫ్) సిద్ధం చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి బూత్ పరిధిలోని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మానవత్వంతో తక్షణ స్పందన... నందిపేట పెంటమ్మ చికిత్సకు 5 లక్షల రూపాయలు మంజూరు

- **24 గంటల్లోనే LOC ఇప్పించిన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**శ్రీరంగాపూర్, ఆగస్టు 27 (జనంసాక్షి):**
వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం కంబాళ్లపూర్ గ్రామానికి చెందిన నందిపేట పెంటమ్మ ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అత్యవసర వైద్య సహాయం అవసరమని తెలియగానే కాంగ్రెస్ నాయకులు మేకల అశోక్ వెంటనే స్పందించి, విషయాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు.పెంటమ్మ గారి ఆరోగ్య పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మానవత్వంతో తక్షణమే స్పందించారు. దీనిని ఎమర్జెన్సీ కేసుగా పరిగణించి ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) విలువైన LOC మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు.ఈ సందర్భంగా పెంటమ్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.

ఆపదలో ఉన్న మా కుటుంబానికి ఇంటి పెద్దన్నగా అండగా నిలిచి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఐదు లక్షల నాజ అందించిన



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాము అని తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో నిమ్స్ లో చికిత్సకు మార్గం సుగమం కావడంతో గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది.

## ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన పిలుపు

**నారాయణపేట, ఆగస్టు 27(జనంసాక్షి):**
నారాయణపేటలో గురువారం ఉద్యోగ జేఏసి నిరసన కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్క రించాలని తెలంగాణ రక్షణ సేన



పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ జిఓ 25ను సవరించాలనీ,జి ఓ 190ను అమలు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. న్యాయమైన హక్కులకు సంబంధిం చినవేనని, ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గవినోళ్ల శ్రీనివాస్ కోరారు.

ఉద్యోగుల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ అండగా నిలుస్తుందని ఉద్యోగుల ఉద్యమంలో కలిసి ముందుకు సాగుతా మని ఆయన స్పష్టం చేశారుఈ సమావేశంలో టిఆర్ఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె బండ నరసింహులు, ఇతర నాయకులు నర్సాపురం చిన్నలాలప్ప విట్లపురం నరసప్ప ఉల్లి గుండం మహేష్ సోషల్ ఆక్టివిటీస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలి: ఆర్‌డీఓ రమాదేవి



**మెదక్ టౌన్, ఆగస్టు 27, (జనంసాక్షి):** ఓటరు జాబితాలో నమోదైన వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించి, అవసరమైన సవరణలు చేసుకోవాలని ఆర్‌డీఓ రమాదేవి సూచించారు. గురువారం మెదక్ పట్టణంలోని 133, 134 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా వివరాల పరిశీలన, సవరణలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆర్‌డీఓ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన కొత్త ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అలాగే ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా, ఫొటో, బంధుత్వం తదితర వివరాల్లో సవరణలు అవసరమైతే ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, సంబంధిత అధికారులు ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యువత సమస్యలపై సమర శంఖం.. ఏఐవైఎఫ్ మహాసభలకు పిలుపు

- రాష్ట్ర మహాసభ గోడ ప్రతులు ఆవిష్కరణ
- ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్



**బెజ్జంకి, ఆగస్టు 27 (జనంసాక్షి):** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీచేయాలని గురువారం ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు బోనగిరి శ్రావణ్‌తో కలిసి రాష్ట్ర మహాసభల గోడప్రతులు ఆవిష్కరించారు. రాష్ట్రంలోనూ తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం,ఉపాధి,విద్య,ఉద్యోగ అవకాశాల సమస్యలపై రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని యువత అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు అంతటి రాకేష్,ఉపాధ్యక్షులు రోడ్డ లక్ష్మణ్,శంకర్,మధు,సుమంత్, వడ్లూరి మల్లేశం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్‌తో సోదరభావం, ఐక్యతకు బలమైన సందేశం



**బెజ్జంకి,ఆగస్టు 27,(జనంసాక్షి):** రక్షాబంధన్ సందర్భంగా దాచారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బైరా మానస రాజేందర్ ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మానస రాకీలు ఉపసర్పంచ్ దీటి బాలనర్స్, పంచా యతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పంచాయతీ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్ మానస రాజేందర్ మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రేమ, ఆప్యాయత, ఐక్యతకు ప్రతీక అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట



**కొల్చారం, ఆగస్టు 27 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఆహార భద్రత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కన్నె బోయిన సుజాత షేకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి మన్సూర్, జిపిఓ రవీందర్, అంగన్వాడీ టీచర్ లలితతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గూడెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**బెజ్జంకి, ఆగస్టు 27,(జనంసాక్షి):** మండలంలోని గూడెం గ్రామంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు,సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్శురాములు, కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు నూనె రాములు, బోనాల రమేశ్, బీఎల్ఓ సరోజన, జోసెఫ్ మేరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త యాప్‌తో అన్ని రకాల ఎరువుల బుకింగ్

**కొల్చారం, ఆగస్టు 27 (జనంసాక్షి):** కొల్చారం రైతు వేదిక, ఎరువుల దుకాణాల వద్ద వ్యవసాయ అధికారులు రైతులకు "ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్" యాప్ ద్వారా ఎరువుల బుకింగ్‌పై అవగాహన కల్పించారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రీ పూర్తికాకపోతే యాప్‌లో భూమి వివరాలు కనిపించవని తెలిపారు.

కొత్త యాప్‌లో యూరియాతో పాటు డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ తదితర అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకోవచ్చని అధికారులు వివరించారు. ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసి తెలుగు లేదా ఇంగ్లీష్ భాషను ఎంచుకుని ఆధార్ లేదా ఫార్మర్ ఐడీతో లాగిన్ కావాలి. ఓటీపీ ద్వారా లాగిన్ అనంతరం భూమి, సర్వే నంబర్ల ఆధారంగా పంట వివరాలు నమోదు చేయాలి.

పంట ఆధారంగా అవసరమైన ఎరువుల పరిమాణాన్ని యాప్ సూచిస్తుంది. రైతులు సూచించిన పరిమాణం లేదా అంతకంటే తక్కువ మొత్తాన్ని బుక్‌చేసుకోవచ్చు. ఎరువుల బుకింగ్‌లో దుకాణాన్ని ఎంపిక చేసిన తర్వాత క్యూ ఆర్ కోడ్, బుకింగ్ ఐడీ వస్తాయి. 48 గంటల్లోగా దుకాణానికి వెళ్లి క్యూ ఆర్ కోడ్ చూపించి ఎరువులు తీసుకోవాలి. గడువు దాటితే కోడ్ చెల్లదు.



ఇప్పటికే యూరియా తీసుకున్న రైతులు సంయమనం పాటించి ఇతర రైతులకు కూడా అందేలా సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పుణ్యవతి, ఏఈవోలు అమృత్, లక్ష్మి, ఆత్మ బీటీఎం గౌతమ్, రైతులు పాల్గొన్నారు.

## వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు



**మెదక్ టౌన్, ఆగస్టు 27 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని టీఎన్‌జీవో భవన్‌లో వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేకల రాజ్‌కుమార్‌ను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మేకల రాజ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని నూతన అధ్యక్షుడు మేకల రాజ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు



**కొల్చారం, ఆగస్టు 27 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో తమకు ఇలాంటి సంక్షేమ ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందలేదని, ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట నర్సింలు, జీపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

- వెల్లివిరిసిన సోదర భావం ఆప్యాయత



**వెల్దండ, ఆగస్టు 27 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలోని అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో ప్రిన్సిపల్ కే జార్జ్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నా చెల్లెలు మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, పీటర్, ఆనంద్ మరియు ఉపాధ్యాయురాలు రాణి, ప్రేమలత, స్వాతి శశిరేఖ, సాయి ప్రసన్న, శోభ, సంధ్య, సునీత, రూపవతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో రాఖీ వేడుకలు



**బాలానగర్, ఆగస్టు 27 (జనంసాక్షి):** బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు గీత, విజ్ఞత, వీణలు పాల్గొని విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులు పాఠశాలలను పర్యవేక్షించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



- **ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడకుంటే తగు చర్యలు**
- **విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 27(జనంసాక్షి);** విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను తరచు సందర్శిస్తూ అక్కడి కార్యకలాపాలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లాలో విద్యాశాఖ పనితీరుపై గురువారం కలెక్టర్ తన చాంబర్ నుంచి అన్ని మండలాల ఎంఈఓ లు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులతో వెబ్ ఎక్స్ మీట్ ద్వారా సమీక్షించారు. పదేపదే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదన్నారు. ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ఎల్ ఆన్‌బోర్డింగ్, విద్యార్థుల నమోదు, డ్రాప్‌బాక్స్ పెండింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

జిల్లాలోని 87 ఎఫ్ఎల్ఎన్ కాంపొనెంట్ పాఠశాలల్లో విద్యార్థుల వారీగా అభ్యసన ఫలితాలను నమోదు చేసి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన బేస్‌లైన్ అసెస్‌మెంట్ ఫలితాలను సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయ సమావేశాల్లో చర్చించి, వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఏ సబ్జెక్టులో, ఏ సామర్థ్యంలో వెనుకబడి ఉన్నాడో గుర్తించి, మూడు నెలల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అవసరమైన వారికి రెమిడియల్, అదనపు తరగతులు నిర్వహించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు.

జిల్లాలో విద్యార్థుల నమోదు ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొన్నారు. సుమారు 6 వేల మంది విద్యార్థులను ఇంకా పాఠశాలల్లో చేర్పించాల్సి ఉందని తెలిపారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు మండల స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కొత్తగా విద్యార్థుల నమోదును పెంచాలని ఆదేశించారు. ఎంఈఓలు, సీహెచ్ఎంల పాఠశాల సందర్శనలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, విద్యార్థుల అభ్యసన స్థాయి, ఎఫ్ఎల్ఎన్ నమోదు, హాజరు, తదితర అంశాలను పరిశీలించాలని సూచించారు. ఉపాధ్యాయుడి పేరు, హోదా, బోధిస్తున్న సబ్జెక్టు, విద్యార్హతలు, బీఈడీ, డీఈడీ వంటి వృత్తిపరమైన అర్హతలు, అదనపు డిగ్రీలు, ప్రత్యేక శిక్షణలు, ఇతర నైపుణ్యాల వివరాలను సేకరించాలని తెలిపారు. పాఠశాల వారీగా ఉన్న ఉపాధ్యాయుల సంఖ్య, గూగుల్ ఫారంలో నమోదైన వివరాల సంఖ్య సరిపోలేలా చూసి ఏ ఒక్క ఉపాధ్యాయుడి వివరాలు మిస్ కాకుండా డేటాను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూర్తయిన యూనిఫాంలను ఆగస్టు 31లోగా విద్యార్థులందరికీ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన వాటికి అవసరమైన చర్యలు తీసుకుని పంపిణీని పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల పనితీరు రాబోయే రోజుల్లో గణనీయంగా మెరుగుపడాలని, లేదంటే తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు ప్రసాద్, మైఖేల్, కర్రెప్ప, ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.



# రికార్డుల నిర్వహణపై డీఎస్పీ పరిశీలన

- **వార్షిక తనిఖీల్లో భాగంగా కల్వకుర్తి సర్కిల్ కార్యాలయ సందర్శన**

**కల్వకుర్తి,ఆగస్టు 27(జనంసాక్షి):**
వార్షిక తనిఖీల్లో భాగంగా కల్వకుర్తి డీఎస్పీ సాయిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం కల్వకుర్తి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించారు. కేసులకు సంబంధించిన వివరాలు, రికార్డుల నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ పనితీరును పరిశీలించిన డీఎస్పీ.. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలు చేసినట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకలు..
# పార్టీ శ్రేణులతో కలిసి జరుపుకున్న - సరిత



**గద్వాల, ఆగస్టు 27 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాఖీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండారి సరిత క్యాంప్ కార్యాలయంలో ఈ రాఖీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు చైర్‌పర్సన్ సరిత స్వయంగా రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సమాజంలో సోదరసోదరీమణుల మధ్య ఉండే ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధాలు ఈ రక్షాబంధన్ ద్వారా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ ప్రత్యేక వేడుకల్లో డీసీసీ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ వెంకట్రామిరెడ్డితో పాటు జిల్లాకు చెందిన పలువురు సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సరితమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సామూహిక రక్షాబంధన్



**మల్దకల్ ఆగస్టు 27 (జనంసాక్షి):** పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోగురువారం సామూహిక రక్షాబంధన్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.సురేష్ పాల్గొని విద్యార్థులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ,ఆప్యాయత, సోదరభావం, పరస్పర రక్షణ వంటి విలువలను చాటుకున్నారు.రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓజి. సురేష్ మాట్లాడుతూ, రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాకుండా పరస్పర ప్రేమ, నమ్మకం,బాధ్యత,రక్షణకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు ఐక్యత, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దండ మండల
# విద్యాధికారిగా అడపాల రాంరెడ్డి



**వెల్దండ, ఆగస్టు 27(జనంసాక్షి):**
నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ ఇంచార్జ్ మండల విద్యాధికారిగా అడపాల రాంరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. పదర మండలంలో విధులు నిర్వహించిన ఆయన వెల్దండ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ నాయక్ తోపాటు ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యాధికారి రాంరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఇక్కడ ఇన్చార్జి ఎంఈఓ గా విధులు నిర్వహించిన సభావత్ చంద్రుడు పదరా మండలానికి బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.ఎ

## అభయుడి
# ఆలయ అభివృద్ధికి 5 లక్షల విరాళం

- **చైర్మన్‌కు అందజేసిన ఎస్పీ ఇన్ఫ్రా డెవలపర్స్ యజమాన్యం**



**ఊర్కొండ, ఆగస్ట్ 27(జనంసాక్షి):** మండల పరిధిలోని ఊరుకోండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కోసం ఎస్పీ ఇన్ఫ్రా డెవలపర్స్ యాజమాన్యం ఉదారత చాటుకుంది.గురువారం ఎస్పీ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేతలు గంట వంశీధర్ రెడ్డి, శ్రీధర్ రావు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విరాళ దాతలను చైర్మన్ మనోహర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో దేవాలయ ధర్మకర్త రాజేష్, గ్రామస్తులు శేఖర్ రెడ్డి, అర్చకులు దత్తాత్రేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కర్రలతో దాడి ముగ్గురిపై కేసు నమోదు



**మల్దకల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో కురవ నర్సింలు అనే వ్యక్తినికురవ జయన్న అతని కుమారులు కలిసి నర్సింలు ఇంటి పైకి బుధవారం రాత్రి 9 గంటలకు వచ్చి గొడవ పడి ఇంటి దగ్గర ఒంటరిగా ఉన్న సమయంలో విచక్షణ రహితంగా దాడి చేశారు. జయన్న అనే వ్యక్తి వెనుక నుంచి కర్రలతో తల పై బలంగా కొడితే నర్సింలు వెంటనే కుప్పకూలి పోయాడు.చుట్టూ పక్క వాళ్ళు విడిపించిన దాడి చేసి ఏం చేసుకుంటారో చేసుకో నాకు డబ్బులు ఉన్నాయి. ఎవరు ఏం చేయలేరు అని కొట్టి వెళ్లిపోయారు. నిషస్థితిలో ఉన్న స్థానికులు గమనించి అంబులెన్స్ ద్వారా గద్వాల ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. గురువారము మల్దకల్ పోలీసులు జయన్న కుమారులు కురువ తిరుమలేష్,కురువ నరసింహులుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.కురువ నరసింహులుప్రస్తుతం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి ఐసియులో చికిత్స పొందుతున్నారు.గత కొంతకాలం నుండి భూతగాదాలు ఇద్దరి మధ్య జరుగుతున్నాయి.భూ సమస్యపై మాట్లాడేందుకు కురువ జయన్న ఇంటికి వెళ్ళగా నిందితులు అతను అతనితో గొడవకు దిగు బూతులు తిడుతూ చంపుతామని బెదిరించారు.

# వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ఊరేగింపు..

- **భక్తిశ్రద్ధలతో జిన్నారంలో పోచమ్మ తల్లి విగ్రహ ఊరేగింపు**



**జిన్నారం, ఆగస్టు 28 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా కొనసాగుతోంది. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న మహోత్సవాల్లో భాగంగా గురువారం పోచమ్మ తల్లి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా జిన్నారం గ్రామంలో వీదులో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

జిన్నారం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా పోచమ్మ తల్లి ఆలయాన్ని పునర్నిర్మించారు. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో పాటు పలువురు దాతలు, భక్తుల ఆర్థిక సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఆలయ పునర్నిర్మాణంతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించడంతో జిన్నారం పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రధాన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఆదివారం జరగనున్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి జిన్నారం పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పోచమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు, దాతలు, స్థానికులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేసారు.

# మర్రిపల్లి పోలింగ్ కేంద్రంలో నోటీసుల పరిశీలన

## తాసిల్దార్ అద్దంకి సునీత



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా మండలంలోని మర్రిపల్లి గ్రామంలో నిర్వహించిన నోటీసుల పరిశీలన కార్యక్రమాన్ని తహసీల్దార్ అద్దంకి సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని 46 పోలింగ్ కేంద్రాల్లో మ్యాపింగ్ లేని 350 దరఖాస్తులు, ఇతర వివరాలు, వివాదాలకు సంబంధించిన 6,863 కేసులు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 7,213 నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

మర్రిపల్లి గ్రామానికి సంబంధించి 183 నోటీసులు ఉండగా, వాటిలో 50 పరిష్కరించినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు వచ్చే నెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. నోటీసులకు సంబంధించిన వ్యక్తులకు సమాచారం అందించి, అవసరమైన పత్రాలు సమర్పించేందుకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామంలోని బీఎల్ఓలకు దరఖాస్తుతో పాటు సంబంధిత పత్రాలను జతచేసి అందజేస్తే, వాటిని పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వివిధ కారణాల వల్ల నోటీసుల పరిశీలనకు వ్యక్తిగతంగా హాజరుకాలేని వారు తమ బంధువుల ద్వారా కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని తహసీల్దార్ సూచించారు. దరఖాస్తుతో పాటు అవసరమైన పత్రాలను జతచేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత ప్రక్రియ ద్వారా సరిచేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# ఓట్లు తొలగిపోకుండా చూడాలి

**నారాయణఖేడ్, ఆగస్టు 27 (జనంసాక్షి):** డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేర్లు లేని వారికి జారీ చేస్తున్న నోటీసులపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి, అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు అఫ్రీన్ మొహీత్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నారాయణఖేడ్ పర్యటనకు వచ్చిన సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో ఆయనను కలిసి నివాస ధ్రువీకరణ పత్రాల విషయంలో స్పష్టత ఇవ్వడంతో పాటు అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా అఫ్రీన్ మొహీత్ మాట్లాడుతూ.. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేర్లు లేని వారికి అధికారులు నోటీసులు అందజేస్తున్నారని తెలిపారు. అయితే నోటీసుల్లో పేర్కొన్న 12 రకాల పత్రాల్లో ముఖ్యంగా నివాస ధ్రువీకరణ పత్రాల విషయంలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. దీంతో చాలా మంది నివాస ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం తరఫున స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు.



అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి కుల ధ్రువీకరణ పత్రాలు తదితర అవసరమైన పత్రాలను త్వరితగతిన జారీ చేసేలా రెవెన్యూ అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, నోటీసులు, సమర్పించాల్సిన పత్రాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- తహసిల్దార్ ఝాన్సీరాణి



**మల్దకల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** ఏ ఒక్క ఓటు కోల్పోకుండా ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని తాసిల్దార్ ఝాన్సీరాణి తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఎస్ఐఆర్ గ్రామసభ సర్పంచ్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ ఝాన్సీరాణి హాజరయ్యారు. ఈ తాసిల్దార్ మాట్లాడుతూ ఏ ఒక్కరూ ఓటు కోల్పోరాదని ప్రతి ఒక్క అర్హత గలవారు ఓటుగా నమోదు చేసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రజల నుంచి అవసరమైన వివరాలు సూచనలు స్వీకరించి ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టమ్మ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు భాగస్వాములై తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయాల అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కరీం వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి జె.సురేష్ కుమార్
- హరితహారంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటకం



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. రవాణా శాఖ అధికారి జె. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్టీఓ కార్యాలయం, డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లు, ఇతర అనుకూల ప్రదేశాల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే హరితహారం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. వాహనాల ద్వారా వెలువడే కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, రవాణా శాఖ పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించారు. "మొక్క నాటుదాం – పర్యావరణాన్ని కాపాడుదాం, పచ్చదనాన్ని పెంచుదాం – భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐఎం. శ్రీకాంత్, ఏఎంవికి, జె.సైదులు, కానిస్టేబుల్ సంతోష్ కుమార్, హోంగార్డు తదితరులు పాల్గొన్నారు. "హరిత రవాణా – హరిత తెలంగాణ" స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణలో రవాణా శాఖ తనవంతు పాత్ర పోషిస్తోందని అధికారులు తెలిపారు.

# స్వీపర్‌లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలి

**మల్దకల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ,వీవీ నరసింహ డిమాండ్ చేశారు. గురువారంమల్దకల్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు స్వీపర్‌లతో ధర్నా నిర్వహించి, తహసిల్దార్ ఝాన్సీరాణి జ్యోతికి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలు కావస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ కార్మికులకు ప్రభుత్వం ఇంకా వేతనాలు విడుదల చేయలేదని అన్నారు. స్వీపర్ కార్మికులకు ఇచ్చే నామమాత్ర వేతనాలు సైతం నెలల తరబడి పెండింగ్ లో ఉంచితే కార్మికులు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. ప్రభుత్వం వేతనాలు సక్రమంగా ఇవ్వకున్న, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పాఠశాలలో పని చేయించుకుంటున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని, స్విపర్ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని,వేతనాలు నేరుగా కార్మికుల ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో




ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు కే.లక్ష్మీ, శంకరమ్మ, సునీత,పార్వతమ్మ, సోమేశ్వరీ,జయమ్మ,రావెలమ్మ, గోవిందమ్మ,కే.అంజన్న, తిమ్మప్ప,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# మాన్‌దొడ్డి సర్పంచ్‌కు నోటీసులు

- 'జనంసాక్షి' కథనం ఎఫెక్ట్

**రాజోళి, ఆగస్టు 27 (జనంసాక్షి):** మాన్‌దొడ్డి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ రాత్రివేళ బయటకు వెళ్లడంపై అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. ట్రాక్టర్‌కు అనుమతి ఉందా ? లేదా ? అనే ప్రశ్నలు తలెత్తగా, సర్పంచ్ సుజాత భర్త ట్రాక్టర్‌ను వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ఉపసర్పంచ్ భీమన్న ఆరోపించారు. దీంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై 'జనంసాక్షి'లో గురువారం కథనం ప్రచురితమైన నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించారు. వెంటనే విచారణ చేపట్టిన అధికారులు మాన్‌దొడ్డి సర్పంచ్ సుజాతకు నోటీసులు జారీ చేయడంతో పాటు జరిమానా విధించినట్లు ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ తెలిపారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్‌జీఎఫ్ క్రీడలపై సమన్వయ సమావేశం

**కొల్చారం, ఆగస్టు 27 (జనంసాక్షి):** కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మండల స్థాయి క్రీడల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, మండల విద్యాధికారి ఉమారాణి, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండల స్థాయి క్రీడా పోటీలను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 8న బాలుర విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 9న బాలికల విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు,



ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# శంశోద్దీన్ పూర్ గ్రామంలో ఎస్ఐఆర్ పై అవగాహన



**రాయికోడ్,ఆగస్టు 27, (జనంసాక్షి):** మండల పరిధిలోని శంషుద్దీన్పూర్ గ్రామంలో సర్పంచ్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో తాసిల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో ఎంఏ షరీఫ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ తమ ఓటర్ వివరాలను పరిశీలించుకొని, ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాబధ్పూర్ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు ప్రకాష్,జిపిఓతో పాటు బిఎల్ఓ, గ్రామస్తులు ఉన్నారు.

## నూతన ఓటర్ల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా అదనపు కలెక్టర్ ఈఆర్ఓ హరిప్రియ



జడ్చర్ల, ఆగస్టు 27 (జనంసాక్షి): జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పౌరులు కొత్త ఓటరు నమోదుతో పాటు ఓటర్ల జాబితా సవరణల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఈఆర్ఓ హరిప్రియ తెలిపారు. గురువారం జడ్చర్లలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు కోసం ఫారం-6, తొలగింపులు లేదా అభ్యంతరాల కోసం ఫారం-7, చిరునామా మార్పులు మరియు వివరాల సవరణల కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, వివరాల్లో ఏవైనా మార్పుచేర్పులు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి సహకరించాలని సూచించారు. సమావేశంలో జడ్చర్ల తహసీల్దార్/ఏఈఆర్ఓ నర్సింగ రావు, అదనపు తహసీల్దార్, జడ్చర్ల పురపాలక కమిషనర్ ఎం. గిరీష్, డిప్యూటీ తహసీల్దార్ (డీటీ), 75-జడ్చర్ల నియోజకవర్గ ఎలక్షన్ డీటీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలకపల్లిలో శోభాయమానంగా బోనాల సంబరాలు



తెలకపల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే శ్రావణమాస బోనాల పండుగను మండల కేంద్రంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కులమత భేదాలకు అతీతంగా గ్రామస్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు తమ సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పోతురాజుల వేషధారణతో బోనాలను సిద్ధం చేశారు. అనంతరం భాజా భజంత్రీలు, నృత్యాల నడుమ బోనాలను మండల పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. గ్రామదేవతలైన పోచమ్మ తల్లి, ఎల్లమ్మ, ఈదమ్మ తల్లులకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు.

## రాఖీ కట్టు... మొక్కను నాటు

- పచ్చటి చెట్లు - ప్రగతికి మెట్లు
- యునైటెడ్ పాఠశాలలో వినూత్న కార్యక్రమం



మునిపల్లి, ఆగస్టు 27(జనంసాక్షి): మునిపల్లి మండలంలోని తాటిపల్లి యునైటెడ్ పాఠశాలలో కరస్పాండెంట్ మల్లేశం విద్యార్థులతో కలిసి వినూత్న కార్యక్రమం చేపట్టారు. "రాఖీ కట్టు... మొక్కను నాటు" అనే సందేశంతో విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని, వారికి మొక్కలను బహుమతిగా అందజేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. "పచ్చటి చెట్లు -- ప్రగతికి మెట్లు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రకృతిని కాపాడుకోవడమే భావితరాలకు అందించే గొప్ప కానుక అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వందనాలమ్మ .. వనదుర్గమ్మ తల్లి



పాపన్నపేట, ఆగస్టు 27 (జనంసాక్షి): మంగళ హారతులు మాత నామస్మరణ, భక్తి వాయిద్యాలతో వనంలో ఆధ్యాత్మికత సంతరించుకుంది.

మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా గురువారం వైభవంగా పల్లకీ సేవా నిర్వహించారు. సుందరంగా పూలతో అలంకరించిన పల్లకీలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అర్చకులు పార్థివశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాజగోపురం,శివాలయం ముందుగా ఈ పల్లకీ ఊరేగింపు కొనసాగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నేరడగం గ్రామంలో అడిషనల్ కలెక్టర్ పర్యటన



మాగనూరు, (జనంసాక్షి): మాగనూరు మండల పరిధిలోని నేరడగం నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అదే విధంగా వివిధ శాఖల అధికారులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని వీధి వీధి గుండా అడిషనల్ కలెక్టర్ తిరుగుతూ పరిస్థితులను పరిశీలించి ముప్పు కారణంగా ప్రభావిత మయ్యే ప్రాంతాలు ప్రజలకు కలిగే ఇబ్బందులు తదితర అంశాలపై వివిధ శాఖల వారు వివరాలు సేకరించారు. అదేవిధంగా మంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ డి.వెంకటమ్మ, ఉప సర్పంచ రవి, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్‌లు సి.అశోక్ గౌడ్, ఆర్ విద్యాసాగర్, మాజీ ఎంపిటిసిలు మౌలాలి, కె.ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాగనూరు మండలం మాజీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, వివిధ పార్టీ నాయకులు శంకర్ గౌడ్, శంకరప్ప, మల్లేష్, మొగలప్ప, కాలప్ప, చందవలి తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ మహా ధర్నా



గద్వాల నడిగడ్డ, ఆగస్టు 27 (జనంసాక్షి); తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు వద్ద మహా ధర్నా, ఐడిఓసి కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.

2వ వేతన సవరణ సంఘం నివేదికను వెంటనే అమలు చేయాలనీ, ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలనీ, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.10,000 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలనీ,కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలనీ, ఉద్యోగులకు పూర్తి స్థాయిలో, సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన మార్గదర్శకాలు, సౌకర్యాలను కల్పించాలనీ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఈ దీర్ఘకాలిక డిమాండ్లపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ నాగార్జున గౌడ్ రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా సంఘ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జేఏసీ కన్వీనర్ బీజాపూర్ ఆనంద్, ప్రభాకర్ శాస్త్రి, జేఏసీ నాయకులు మోహన్ ,రమేష్, గోపాల్ ,ఎల్లస్వామి, బుచ్చన్న, లక్ష్మీనారాయణ, టిఎన్జిఓస్ నాయకులు నాగేష్, విష్ణు, అబ్దుల్ బాబు, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సోదర సంఘ నాయకులు ఉద్యోగులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీఎన్జీవోల మహాధర్నా

- పెన్షన్లు, కరువు భత్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి: టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్



మెదక్, ఆగస్టు 27 (జనంసాక్షి) : ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాల ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంత నరేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను ప్రకటించి ఫిట్‌మెంట్ అమలు చేయాలని, ఆరు విడతల కరువు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉద్యోగి నుంచి ఒకటిన్నర శాతం చందాతో నగదు రహిత ఆరోగ్య కార్డుల పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే వరకు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ మహాధర్నాలో జేఏసీ ప్రతినిధులు విటల్, రాజ్‌కుమార్, నాగభూషణం, పద్మారావు, కొంగోటి యాదగిరి, సౌమ్య నాయక్, నర్సింగ్‌రావు, జగదీష్ చంద్ర, శ్యాంసుందర్, సంగయ్య, ఇక్బాల్ పాషా, ఫజాలుద్దీన్, లీల, శివాజీ, రాధ, గోపాల్ , టీజీవో, పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీటీఎఫ్, టీఆర్టీఎఫ్, పెన్షనర్ల సంఘం తదితర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ మండల పీఆర్టీయూ అధ్యక్షుడిగా శిరిగె చంద్రశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక



మెదక్, ఆగస్టు 27(జనంసాక్షి): మెదక్ మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. 2026-28 సంవత్సరానికి మండల అధ్యక్షుడిగా శిరిగే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా బిమ్లా నాయక్ వ్యవహరించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శిరేగే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**నూతన కార్యవర్గం:**

మెదక్ మండల అసోసియేట్ అధ్యక్షుడిగా గోపీచంద్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా సంగీత, ఉపాధ్యక్షుడిగా సంతోష్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా కేశవి ఎన్నికయ్యారు.

కార్యదర్శులుగా సాయిలు, శంకర్ రెడ్డి, మహిళా కార్యదర్శులుగా వేదవతి, సృజన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య నాయక్, మాజీ అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్, సుంకరి కృష్ణ, సబ్బని శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, మహేష్ కుమార్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు, ప్రభుత్వ వైద్యులు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి):** జిల్లాలో డెంగ్యూ కారణంగా ఇకపై ఒక్క మరణం కూడా సంభవించకుండా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై గురువారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో డెంగ్యూ కేసుల పరిస్థితి, నియంత్రణ చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఇటీవల వనపర్తి పట్టణంలో డెంగ్యూ కారణంగా బాలిక మృతి చెందిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. కేసును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడంలో నిర్లక్ష్యం వహించిన నోడల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు.

జ్వరంతో ఆస్పత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికీ అవసరమైన పరీక్షలు నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ అనుమానం ఉన్న వారికి



ర్యాపిడ్, ఎలిసా పరీక్షలు చేయడంతో పాటు పాజిటివ్‌గా నిర్ధారణైన వెంటనే కేసు వివరాలను ఆరోగ్య శాఖకు తప్పనిసరిగా తెలియజేయాలని స్పష్టం చేశారు. ప్రతి కేసుకు సంబంధించి రోగి పేరు, చిరునామా తదితర వివరాలు అందించాలని తెలిపారు. ఈ సమాచారంతో సంబంధిత ప్రాంతాల్లో వైద్య సిబ్బంది పర్యటించి పరీక్షలు నిర్వహించడంతో పాటు దోమల నియంత్రణ చర్యలు చేపట్టవచ్చన్నారు.

**ప్రతి శుక్రవారం డ్రై డే పకడ్బందీగా...**

ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాలను



సమర్థవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, దోమల లార్వా వృద్ధి ప్రాంతాలను గుర్తించి యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య, ఆరోగ్య, మున్సిపల్, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ బాబు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి విద్యార్థి అద్భుత ప్రతిభ - రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో మనోజ్‌కు రజత పతకం!

**ఎర్రవల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి):** స్థానిక ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థి టి. మనోజ్ రాష్ట్ర స్థాయిలో సరికొత్త రికార్డు సృష్టించాడు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జె.ఎన్. స్టేడియంలో ఆగస్టు 26, 27 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మనోజ్ మెరుపులు మెరిపించాడు.దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో, అండర్-14 విభాగంలో మనోజ్ తన అసాధారణ వేగాన్ని, నైపుణ్యాన్ని ప్రదర్శించి ద్వితీయ స్థానంతో పాటు రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. రామకృష్ణ కుమారుడైన టి. మనోజ్ సాధించిన ఈ అద్భుత విజయంపై పాఠశాల సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల యాజమాన్యం ఘన సత్కారంమనోజ్ సాధించిన ఈ చారిత్రాత్మక విజయంపై పాఠశాల డైరెక్టర్



వీర శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ శివకుమార్ ప్రత్యేకంగా స్పందించారు. మనోజ్ అంకితభావం, నిరంతర కృషి, మరియు క్రీడాస్ఫూర్తి పాఠశాలకే కాకుండా ఎర్రవల్లి ప్రాంతానికి ఎంతో గర్వకారణమని వారు కొనియాడారు. భవిష్యత్తులో మనోజ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యాజమాన్యం, అధ్యాపక బృందం, మరియు తోటి విద్యార్థులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలువిద్యార్థిని ఒక విజేతగా తీర్చిదిద్దడంలో తెరవెనుక ఉండి ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ కుమార్, అశోక్, మరియు రమేష్‌లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. కేవలం చదువులోనే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి సరైన శిక్షణ అందిస్తూ ఇలాంటి గొప్ప విజయాలకు కారణమవుతున్న క్రీడా విభాగం కృషిని వారు ఎంతగానో ప్రశంసించారు.

# 23వ వార్డులో సర్‌పై ప్రత్యేక సమావేశం

- ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండాలి
- మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 27(జనంసాక్షి):**

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ పాల్గొని బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ), బూత్ స్థాయి



ఏజెంట్లు (బిఎల్లుఏ), వార్డు ప్రజలతో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువత కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్ల జాబితా సక్రమంగా ఉండటం అవసరమని చైర్మన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వార్డు ప్రజలు తమ ఓటరు వివరాలను స్వయంగా పరిశీలించుకోవడంతో పాటు, కుటుంబ సభ్యులు, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా పరిశీలించుకోవాలని సూచించారు.సమావేశంలో 21వ వార్డు కౌన్సిలర్ పడిగే శంకర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బిఎల్ఓ, బిఎల్లుఏ లు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన వివరాలు, సవరణ ప్రక్రియపై సూచనలు అందించాలని కోరారు.అనంతరం వార్డు ప్రజలు తమ ఓటర్ల జాబితాకు సంబంధించిన సమస్యలు, వివరాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు జంగీర్, ప్రవీణ్, బిఎల్ఓలు, బిఎల్ఏ లు, 23వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్



**నారాయణపేట, ఆగస్టు 27(జనంసాక్షి):**

అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్రమైన రాఖీ బంధం ద్వారా విద్యార్థులలో సోదరభావం, ప్రేమ, బాధ్యత వంటి సద్గుణాలు పెంపొందుతాయనీ వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బజరంగ్దళ్ సభ్యు లు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**నంగునూరు ఆగస్టు 27 (జనంసాక్షి):**

నంగునూరు మండలం వ్యాప్తంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వ



ర్యంలో నంగునూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోదరభావాన్ని, సంస్కృతిని కాపాడటం ప్రతి ఒక్కరి భాధ్యత అని తపస్ మండల అధ్యక్షులు కత్తుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రకాంత్ అన్నారు.

ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ఇటిక్యాల, ఆగస్టు 27(జనంసాక్షి):** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఇటిక్యాల పిహెచ్ సీ డాక్టర్ రాధిక విద్యార్థులకు సూచించారు. గురువారం ఇటిక్యాల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆమె వైద్య సిబ్బందితో కలిసి 72 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 118 మంది విద్యార్థులకు టీడీ ఇంజక్షన్లు చేశారు. విద్యార్థులు పోషక విలువలతో కూడిన ఆహారాలను తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండి చదువుపై దృష్టి సారించే వీలుంటుందన్నారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. అంతకుముందు కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, తాగునీటిని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేష్, వైద్య సిబ్బంది శేఖర్, చంద్రనాగమ్మ, విశ్వనాథమ్మ, ఎలిజబెత్ ఉన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం..

- డిటిఓ సురేష్ కుమార్



**పెబ్బేరు, ఆగస్టు 27 (జనంసాక్షి):** పర్యావరణాన్ని కాపాడుదామని వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం పెబ్బేరు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పెబ్బేర్ ఎంవీఐ మెగా గాంధీ ఆధ్వర్యంలో ఆవరణ పరిధిలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ నిషేధం, విధించింది. అయినప్పటికీ సమాజంలో మార్పు రాలేదని వాపోయారు. ప్రకృతికి విరుద్ధంగా వెళ్తే వినాశనం మొదలవుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడ యూరియాను అందించాలి

## రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

**చేర్యాల, ఆగస్టు 27(జనంసాక్షి):** యూరియా కాంప్లెక్స్ ఎరువులు అవసరం ఉన్న రైతులందరికీ ఎమ్మార్పీ ధరలకె విక్రయించాలని, వ్యవసాయ శాఖలో ఏవో ,ఏడిఏ శాశ్వత అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భం



గా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల యూరియా యాప్ ఫర్టిలైజర్ యాప్ లను కొత్తగా తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈ యాప్ పద్ధతిని తొలగించాలని ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా స్టాకు ఉన్నప్పటికీ యూరియా అవసరమున్న రైతులకు దొరకడం లేదని ఫర్టిలైజర్ షాపు యజమానులు నానారకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మార్పీ రేట్లకు మించి విక్రయిస్తూ ప్రతి యూరియా బ్యాగు పైన అదనంగా రైతులకు అవసరం లేని పురుగుమందులు, గుళికలు, ఇతర పెట్టిసైడ్స్ ను కొనుగోలు చేయాలని ఆంక్షలు విధిస్తూ అలా కొనుగోలు చేసిన రైతులకే యూరియానందిస్తున్నారని, ఈ అవినీతిని వెంటనే అరికట్టాలని స్థానికంగా వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నాగపురి కనకయ్య, పట్టణ కార్యదర్శి తుప్పతిరాజు, రైతు సంఘం కార్యకర్తలు సూర్ణ తిరుపతి, కత్తుల మల్లారెడ్డి, దాసరి కనకయ్య, ప్రభాకర్, కరుణాకర్, రమేష్, బాలు, చంద్రం, రవీందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ఆహ్వానం



**జడ్చర్ల, ఆగస్టు 27 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ కావేరమ్మపేట డాక్ బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి వద్ద గల శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ఈ నెల 30న (ఆదివారం) బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. బోనాల పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు గురువారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట లక్ష్మణ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంశీ కృష్ణ చారి, చటమోని రమేష్ యాదవ్, బుర్ల వెంకటయ్య, కమిటీ సభ్యులు గోనెల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్

- విష్ణు హైస్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**బిజినపల్లి, ఆగస్టు 27(జనంసాక్షి):** బిజినపల్లి మండల పరిధిలోని లింగస్వామిపల్లి నల్లవాగు గేటు సమీపంలో ఉన్న విష్ణు హైస్కూల్ లో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హమీద్, తిరుపతయ్య, హిమబిందు, కావ్య, విష్ణుప్రియ, తిరుపతయ్య, సోమ్లా నాయక్, పద్మ, అనిత, జ్యోతి, ఆయమ్మ పావని తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న జరిగే మాలల ఛలో సెక్రటేరియట్ ను విజయవంతం చేయండి

- జాతీయ మాల మహానాడు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ
- ఛలో సెక్రటేరియట్ కరపత్రాల ఆవిష్కరణ



**చేర్యాల, ఆగస్టు 27(జనంసాక్షి) :** మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 31న చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ తెలిపారు. చేర్యాల అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమ సమావేశంలో "చలో సెక్రటేరియట్" కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన పలువురు నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ 99లో మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ 20 పాయింట్లలోపు రెండు పాయింట్లు మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాశీ వెంకటేష్, సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, చేర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గుసక వాసంతి,యూత్ నియోజకవర్గ ఇంచార్జి పాకనాటి భాస్కర్, పడిదము మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బ్లాస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలి... పంట నష్టంతో రైతు ఆత్మహత్యాయత్నం



**గద్వాల, ఆగస్ట్ 27 (జనంసాక్షి):** మండలంలోని సల్కాపురం శివారులో భారత్ మాల ప్రాజెక్టు కాంట్రాక్టర్లు క్రషర్ మిషన్తో చేపడుతున్న అక్రమ బ్లాస్టింగ్ల వల్ల తన పంట పూర్తిగా నష్టపోయిందని రైతు యేసు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రింబవళ్లు కష్టపడి, అప్పులు తెచ్చి సాగు చేసిన పంట కళ్లముందే నాశనమవడంతో తట్టుకోలేకపోయానని ఆయన కన్నీరుమున్నీరయ్యారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతోనే, ఇక బతికి దండగనే మనస్తాపంతో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ప్రాణం కంటే మిన్నగా చూసుకున్న చేను రాళ్ల దిబ్బగా మారడం చూసి గుండె పగిలిందని, తమలాంటి పేద రైతుల ప్రాణాలంటే పాలకులకు, కాంట్రాక్టర్లకు లెక్కలేకుండా పోయిందని ఆయన ఆసుపత్రి బెడ్ పై నుంచే రోదించారు.ప్రస్తుతం గద్వాల జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యేసును టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రంజిత్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా జనావాసాలు, పంట పొలాల మధ్య పేలుళ్లు జరుపుతూ రైతుల పొట్టగొడుతున్న కాంట్రాక్టర్లపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ బ్లాస్టింగ్లు నిలిపివేయాలని, బాధితుడికి పూర్తి నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## బంధాలను బలోపేతం చేసే పండుగ.. రక్షాబంధన్..

- విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు వేణుగౌడ్, పిలుపు..



**మహమ్మదాబాద్,ఆగస్టు 27(జనంసాక్షి):** అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని,విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఎన్.వేణుగౌడ్, పిలుపునిచ్చారు. గురువారం నాడు మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు,వేణుగౌడ్ మాట్లాడుతూ.. రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుని,ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి దస్తయ్య,చింతకింది కేశవులు,మండల సత్సంగ్ విభాగ్ జనార్ధనాచారి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాజీపల్లి గ్రామంలో లబ్ధిదారులకు కార్డులు అందజేసిన సర్పంచ్



**కొల్చారం, ఆగస్టు 27 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని అప్పాజీ పల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు పేద, నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలం, సదాల నర్సింలు, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోషిని, జీపీఓ రవీందర్, వార్డు సభ్యులు సావిత్రి, కడూరి సుశీల, చింతల సురేందర్‌తో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్‌తో సోదరభావం, దేశభక్తిపై అవగాహన



**తెలకపల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వక్త తెలకపల్లి ఖండ కార్యవాహ మూడావత్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖండ వ్యవస్థ ప్రముఖ్ ఎర్రగిన్నెల రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడావత్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. పెద్దల పట్ల మర్యాద, గురువుల పట్ల గౌరవం కలిగి ఉన్నప్పుడే విద్యార్థులు తల్లిదండ్రులు, అన్నదమ్ములు, బంధుమిత్రులను గౌరవిస్తారని అన్నారు. విద్యార్థి దశ నుంచే మంచితనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థులు 'నేను నీకు రక్ష.. నాకు నీవు రక్ష.. మనిద్దరం కలిసి దేశానికి రక్ష' అనే సందేశంతో పరస్పరం రక్షలు కట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌రావు మాట్లాడుతూ.. రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థులు మండల కేంద్రంలోని బ్యాంకులు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, బస్టాండ్ తదితర ప్రాంతాలకు వెళ్లి రక్షలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారని తెలిపారు. విద్యార్థుల సేవాభావాన్ని చూసిన ప్రతి ఒక్కరూ వారిని ఆశీర్వదిస్తూ, మంచి విద్యతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారని తెలిపారు. అదేవిధంగా సిద్ధార్థ మోడల్ స్కూల్, కేకే రెడ్డి, ఎస్ఆర్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనూ రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# కంటి దానం మరో ఇద్దరికి చూపు ప్రసాదం

- ప్రత్యేక శిబిరంలో 21 మందికి కంటి ఆపరేషన్లు



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్న 41వ నేత్రదాన పక్షోత్సవాల భాగంగా గురువారం నాడు పాత కలెక్టరేట్లో నిర్వహించిన కంటి శిబిరంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. లింగ బేదం లేకుండా మరణించిన వ్యక్తి నుండి 6 గంటలలోపు నల్ల గుడ్డులోని కార్నియాను దానం చేస్తే మరో ఇద్దరికి కంటిచూపు ప్రసాదిస్తుందని ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ అన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన కంటి శిబిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన 51 మంది కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 21 మందిని కేటరాక్ట్ పొర గుర్తించి రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్స్ లో కంటి ఆపరేషన్లకు పంపారు. మరణించిన వ్యక్తి నుండి 6 గంటల్లోపు కంటి దానం చేయదలచిన కుటుంబ సభ్యులు సెల్ నెంబర్ 9440876556 లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి, సిబ్బంది అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల తవ్వకాలు.. రెచ్చిపోతున్న ముఠాలు



**గట్టు, ఆగస్టు 27(జనంసాక్షి):** గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో గుప్త నిధుల ముఠాలు రెచ్చిపోతున్నాయి. నిధుల కోసం పాడుబడిన ఆలయాలు, గుట్టలను అడ్డగోలుగా తవ్వేస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.తాజాగా గట్టు హైస్కూల్ వెనుక ఉన్న గుట్టపై గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి తవ్వకాలు జరపడం కలకలం రేపింది. ఉదయం స్థానికులు గుట్టపై పెద్ద గుంతలను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.గతంలో బిచ్చాల పేటలో, నేతాజీ సర్కిల్ సమీపంలో ఇంటి గోడ కూల్చుతుండగా పాతకాలపు నాణేలు, బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. దీంతో ఈ ప్రాంతంలో నిధులు ఉన్నాయనే ప్రచారం ముఠాలను ఆకర్షిస్తోంది.రాత్రి వేళల్లో మంత్రాలు, క్షుద్రపూజలు చేస్తూ తవ్వకాలు సాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు గస్తీ పెంచి నిఘా ఉంచాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రోబోటిక్, అడ్వాన్స్డ్ లాప్రోస్కోపిక్ సర్జరీలతో క్లిష్ట చికిత్సలకు సులభ పరిష్కారం




నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి): ఆధునిక వైద్య సాంకేతికతతో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను రోబోటిక్, అడ్వాన్స్డ్ లాప్రోస్కోపిక్ విధానాల ద్వారా సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఉందని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాక్టర్ కృష్ణ చౌదరి తెలిపారు. సంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే అధునాతన లాప్రోస్కోపిక్, రోబోటిక్ సర్జరీల్లో చిన్న కోతలతో చికిత్స చేయవచ్చని, తద్వారా రోగులకు నొప్పి, అసౌకర్యం తక్కువగా ఉండే అవకాశం ఉందని వివరించారు. ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గడంతో పాటు త్వరగా కోలుకుని దైనందిన కార్యకలాపాలకు తిరిగి వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు.

కిడ్నీ, అండాశయాలు, పేగులు, గ్యాస్ట్రో ఎంటరాలజీకి సంబంధించిన కొన్ని క్లిష్టమైన సమస్యలకు రోబోటిక్ సాంకేతికతతో ఆధునిక చికిత్స అందిస్తున్నామని చెప్పారు. రోబోటిక్ సర్జరీలో సర్జన్లకు క్లిష్టమైన ప్రాంతాల్లో మెరుగైన నియంత్రణ, స్పష్టత, ఖచ్చితత్వంతో పనిచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**ఆరోగ్య బీమా సదుపాయం...**

రోబోటిక్, లాప్రోస్కోపిక్ చికిత్సలకు పాలసీ నిబంధనలు, చికిత్స అర్హతలకు అనుగుణంగా ఆరోగ్య బీమా కవరేజ్ లభించే అవకాశం ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చికిత్సకు ముందు రోగులు తమ బీమా వివరాలను ఆసుపత్రిలో నిర్ధారించుకోవాలని సూచించారు.

ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో నిపుణుల వైద్య సలహా తీసుకోవాలని డాక్టర్ కృష్ణ చౌదరి సూచించారు. కార్యక్రమంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్లు సుదర్శన్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం

- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అందె అశోక్
- రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ




చేర్యాల, ఆగస్టు 27(జనంసాక్షి): కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించేది ఏఐటీయూసీ మాత్రమేనని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కార్యాలయంలో కార్మిక సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1920లో ఆవిర్భవించిన ఏఐటీయూసీ 105 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల సాధనే ఏకైక లక్ష్యంగా పనిచేస్తూ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి కార్మిక చట్టాల సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను బలహీనపరిచే విధంగా ఉన్నాయని, తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందన్నారు. అసంఘటిత రంగ కార్మికులు, ఆటో డ్రైవర్లు, హమాలీలు, నిర్మాణ కార్మికులు సహా అన్ని వర్గాల శ్రామికులు ఏకమైతేనే తమ హక్కులను సమర్థవంతంగా కాపాడుకోగలరని పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర నాలుగవ మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కర్రె ఆంజనేయులు, పాల సాయిరెడ్డి, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, పోషబోయిన పరమేశ్వర్, బియ్య బాలరాజు, మనెపల్లి కిష్టయ్య, సిద్దిరాం భద్రయ్య, నంగి సత్తయ్య, ఎగుర్ల ఎల్లయ్య, చేర్యాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా డైలాగ్ లో భాగంగా ఖేల్ కి బాత్ పీ.ఎం.కే సాత్



సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి): వికసిత్ భారత్ యువ కనెక్ట్-స్పోర్ట్స్ ఎడిషన్ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం దేశవ్యాప్తంగా 1,600 ప్రాంతాల్లో 8 లక్షలకు పైగా యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ సంభాషణ నిర్వహిస్తారని తెలిపారు.

మెదక్ 29న దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు మైభారత్ మేరా యువత భారత్ మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. దిగ్గజ హాకీ క్రీడాకారుడు, జాతీయ ఐకాన్ మేజర్ ధ్యాన్ చంద్ జీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే ఈ సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాన్ని ఆగస్టు 27న స్థానిక తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ యువత భాగస్వామ్యం, క్రీడల అభివృద్ధి, దేశ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా డైలాగ్ లో భాగంగా ఖేల్ కి బాత్ పి.ఎం కె సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. దేశంలోని యువత, క్రీడాకారులు మరియు భారతదేశ భవిష్యత్తు తరాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమం కింద దేశంలోని ప్రతి జిల్లాలో రెండు కళాశాలల్లో ఖేలో ఇండియా డైలాగ్ లో భాగంగా ఖేల్ కి బాత్ పి.ఎం కె సాత్ కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమాల ద్వారా యువత క్రీడాకారులతో నేరుగా సంభాషించే అవకాశం లభించింది అని తెలిపారు. గత 12 సంవత్సరాల్లో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ క్రీడా వ్యవస్థలో వచ్చిన మార్పులను యువతకు తెలియజేయడంతో పాటు, వారి ఆలోచనలు, సూచనలు, ఆకాంక్షలను తెలుసుకోవడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రత్యేకమైన అంశంగా ఆగస్టు 27న మోదీ దేశవ్యాప్తంగా 1,600 ప్రాంతాల్లో ఉన్న 8 లక్షలకు పైగా యువతను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు ఈ కార్యక్రమం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువతను ఒకే జాతీయ వేదిక ద్వారా అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులు, యువతీ యువకులందరూ ఉదయం 10:00 గంటలలోపు సంబంధిత వేదికలకు చేరుకోగా ప్రధానమంత్రి ప్రసంగం విక్షించారు అనంతరం స్థానిక యువతతో పరస్పర చర్చలు మరియు భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ముఖ్యంగా మై భారత్ వాలంటీర్లు మరియు స్థానిక క్రీడాకారుల మధ్య ప్రత్యేక యువత పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

గత 12 సంవత్సరాల్లో భారతదేశ క్రీడా మౌలిక సదుపాయాల్లో వచ్చిన మార్పులు, క్రీడాకారులకు అందుతున్న అవకాశాలు మరియు దేశ క్రీడా వ్యవస్థ అభివృద్ధిపై చర్చించడం జరిగింది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షల్ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట ప్రిన్సిపాల్ డా. వి. సునీత, ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి రంజిత్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారిని డా సీ. హెచ్ పుష్పలత, స్పోర్ట్స్ పర్సన్, మేడరేటర్ పాల్గొన్నారు.

### రెండో విడత ఇందిరమ్మ

## ఇళ్లను వెంటనే మంజూరు చేయాలి



తెలకపల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని చైతన్య భారతి స్కూల్లో సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడం సరికాదన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాను విడుదల చేసి, వెంటనే ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, ఈ నెల 31న జిల్లా వ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ఖిల్లా బిఆర్ఎస్ పార్టీ

## మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్‌పై కేసు నమోదు



ఖిల్లా ఘనపురం, 27 ఆగస్టు (జనంసాక్షి): వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఖిల్లా ఘనపురం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్సై వెంకటేష్ గురువారం వెల్లడించారు.

ఈ నెల 24న వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి కర్నే తాండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు అని అది జీర్ణించుకోలేని మాజీ ఎంపీపీ ఆగస్టు 25న ప్రెస్ మీట్ నిర్వహించి, కర్నే తాండ రోడ్డు పునర్నిర్మాణం పరిస్థితిపై మాట్లాడుతూ ఎమ్మెల్యేపై అసభ్యకర పదజాలంతో అవమానకర వ్యాఖ్యలు చేశారని అలాగే సోషల్ మీడియాలో ఎమ్మెల్యేను కించపరిచే విధంగా తప్పుడు ప్రచారం వ్యాప్తి చేయడంతో పాటు,ఆయా గ్రామాల్లో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొల్పేలా వ్యాఖ్యలు చేశారని ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తగొల్ల కృష్ణయ్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ, ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలను పోలీసులకు సమర్పించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దిశ కమిటీ జిల్లా సభ్యులు రవి నాయక్,లక్ష్మయ్యా నాయక్,అల్లమైపల్లి సర్పంచ్ దేవజ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు షాపూర్ నవీన్, మామిడిమడా సర్పంచ్ లింగం,కమలోద్దీన్ పూర్ సర్పంచ్ గోపాల్ యాదవ్ చిన్న రెడ్డి,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### మహిళపై హత్యాచారానికి

## పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- దళిత, బహుజన ప్రజా సంఘాల డిమాండ్



మక్తల్, ఆగస్టు 27 (జనంసాక్షి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిద్రిస్తున్న ఓ నిస్సహాయ మహిళపై జరిగిన హత్యాచారం, దాడిని దళిత, బహుజన ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. స్థానిక ఐబీ (అతిథి గృహం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిన్న అర్ధరాత్రి వేళ ఒంటరి మహిళపై దుండగులు అఘాయిత్యానికి ఒడిగట్టి, తీవ్ర రక్తగాయాలు చేసి ప్రాణాపాయ స్థితికి తీసుకురావడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. పట్టణంలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్టు షాపులు, టీ దుకాణాల్లో మద్యం అమ్మకాలు, అక్రమ గంజాయి దందాలపై పోలీసులు, అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి అకృత్యాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఈ ఘటనకు ప్రభుత్వం, పోలీసులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం నాయకులు చిన్న వెంకటన్న, కేవీపీఎస్ నాయకులు డి. చంద్రశేఖర్, డా. బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, కురువ లింగం, దళిత సంఘాల నాయకులు జీర్లల్ నగేష్, సీయూటీఐ నాయకులు గోవిందరాజులు, ఏఐటీయూసీ నాయకులు టి. నర్సింలు, గొరిగే నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జగ్గలి అంజప్ప, కురువ నరసింహులు, కేఎంపీఎస్ నాయకులు రాములు, మాదాసి కురువ సంఘం నాయకులు గరమేష్, జంబన్, శివలింగప్ప, అశోక్, ఎ. రమేష్, అంబేద్కర్ సంఘం నాయకులు తల్వార్ నరేష్, పెరియార్ సంఘం నాయకులు అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టబద్ధమైన దత్తతే సురక్షితం

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- కలెక్టర్ సమక్షంలో బాలికను దత్తత తీసుకున్న దంపతులు

**మెదక్, ఆగస్టు 27(జనంసాక్షి):** బాలల సంక్షేమం, సంరక్షణలో భాగంగా చట్టబద్ధమైన దత్తత ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ సమక్షంలో హైదరాబాద్ కు చెందిన దంపతులు బాలల సదన్ లో 11 సంవత్సరాల బాలిక అపర్ణను చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా తమ కుటుంబంలోకి స్వీకరించారు.

2025 లో ప్రభుత్వ పోర్టల్ మిషన్ వాత్సల్య ద్వారా చట్టబద్ధ దత్తత కోసం హైదరాబాద్ కు చెందిన దంపతులిద్దరూ దరఖాస్తు చేసుకున్నారన్నారు. బాలల సంక్షేమానికి సంబంధించిన నిబంధనలను పాటిస్తూ, అధికారిక ప్రక్రియ ద్వారా దత్తత తీసుకోవడం ద్వారా బాలలకు సురక్షితమైన, ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణాన్ని కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. దత్తత తీసుకునే తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను, సంబంధిత అధికారుల మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా బాలల భవిష్యత్తుకు భద్రత కల్పించడంతో పాటు, వారికి కుటుంబ ప్రేమ, ఆప్యాయత, విద్య, సంరక్షణ అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. బాలలను చట్టవిరుద్ధంగా దత్తత తీసుకోవడం లేదా ఇవ్వడం చేయరాదని, దత్తతకు సంబంధించి ఎలాంటి అనధికార మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం దత్తత తీసున్న బాలిక బాగోగులను ప్రతి 6 నెలలకు ఒక సారి పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా బాలికను దత్తత తీసుకున్న దంపతులను జిల్లా కలెక్టర్ అభినందించారు. బాలికకు మంచి భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, డిసిపిఓ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

### మహిళపై

## పాశవిక దాడి: నిందితులను కఠినంగా శిక్షించాలి

- బీసీ సంఘం నాయకులు



**మఖ్తల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** పట్టణంలో బిక్షాటన చేసే మహిళపై అర్ధరాత్రి జరిగిన పాశవిక దాడిని జ్యోతిరావు పూలే బీసీ సంఘం, ఎంఆర్పిఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్, 12 ఏళ్ల కుమారుడి ముందే మహిళపై అఘాయిత్యానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అన్నారు. పట్టణంలో గంజాయి విక్రయాలు పెరగడం, రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్ లోపించడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలికి మెరుగైన వైద్యం, ప్రభుత్వ సహాయం, బాలుడికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, టైలర్ నజీర్, కావలి వెంకటేష్, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బోడజనంపేట


## గ్రామంలో మహిళా సంఘాలకు అవగాహన శిక్షణ



**బాలానగర్, ఆగస్టు 26(జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం బోడజనం పేట గ్రామంలో గురువారం గ్రామ సంఘం ఆధ్వర్యంలో చిన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సంఘం ఓబీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఆర్పీలు ఎస్.కె. చందా సుల్తానా, విజయలక్ష్మి మహిళలకు సంఘాల నిర్వహణ, పొదుపు విధానాలు, బ్యాంకు లావాదేవీలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సంఘాల ద్వారా ఆర్థికంగా ఎలా ఎదగాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వీవో, కార్యదర్శి అనిత, సీసీ కరీం, వీవోఏ డ్యాగ కవితతో, పాటు పలు స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డా.మైనంపల్లి రోహిత్ రావు ఇంట్లో రాఖీ సంబరాలు

- రాఖీ బంధన్ ప్రజాసేవలో అండగా నిలిచే నమ్మకానికి ప్రతీక





**మెదక్ బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి):** యంగ్ డైనమిక్ డా.మైనంపల్లి రోహిత్ రావు మెదక్ మున్సిపాల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్ తోపాటు దొంతి లక్ష్మి, బుజరంపేట అరుణ, రాగి వనజ, చేదల్ సంధ్య, పల్లె రాణి, రాజ్యమా, పుట్టాల లలిత, నాశ్రీన్, అనూష తదితరులు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా కానుగు రాధిక మాట్లాడుతూ.. రాఖీ అనేది కేవలం అన్నాచెల్లెళ్ల బంధానికి గుర్తు మాత్రమే కాదు.. ఆప్యాయత, విశ్వాసం, పరస్పర సహకారానికి ప్రతీక. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, యువతకు అండగా నిలుస్తున్న డా. మైనంపల్లి రోహిత్ రావు గారికి రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నారు.

ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న డా. మైనంపల్లి రోహిత్ రావు గారి నాయకత్వంలో మెదక్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేసే నాయకత్వానికి ఈ రాఖీ బంధం ఒక ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

మెదక్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా యువ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని కానుగు రాధిక భూపతి రాజ్ గారు తెలిపారు. ఈ సందర్భంగా డా. మైనంపల్లి రోహిత్ రావు గారికి, వారి కుటుంబ సభ్యులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# మనోహరాబాద్‌లో ఘనంగా ఉచిత పశువైద్య శిబిరం



**మనోహరాబాద్, ఆగస్టు 28 (జనంసాక్షి):** గోసంరక్షణ, పశువుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా పశువైద్య సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య అన్నారు. గురువారం మనోహరాబాద్‌లోని శ్రీవాసు గోదామము గోశాలలో లయన్స్ క్లబ్‌ల ట్వినింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా గోశాలలోని గోవులు, లేగదూడలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు, మందులు అందించారు. గోవులను ఎలా సంరక్షించాలి, వాటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే అంశాలపై గోశాల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. మూగజీవాలకు ఆశ్రయం కల్పిస్తున్న శ్రీవాసు గోదామము నిర్వాహకులను డాక్టర్ వెంకటయ్య అభినందించారు.

తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ మాట్లాడుతూ గోశాల ఏర్పాటు చేసి అనాథ గోవులకు ఆశ్రయం కల్పించడం గొప్ప సేవ అన్నారు. భారతీయ సంస్కృతిలో గోవుకు ప్రత్యేక స్థానం ఉందని, గోసేవ, గోసంరక్షణ ప్రాధాన్యతను యువత, చిన్నారులకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గోసంరక్షణ ద్వారా సంస్కృతి, ప్రకృతి, మానవత్వాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులకు డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఫర్ వెటర్నరీ లయన్ డాక్టర్ డి.లింగమూర్తి సహకారంతో ఉచిత పశువైద్య మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్‌లు సామాజిక సేవలతో పాటు మూగజీవాల సంరక్షణకు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

కార్యక్రమంలో లయన్ బండారు రామ్ ఫణిధర్ రావు, రీజియన్ చైర్మన్ జిల్లా రమేష్, జోన్ చైర్మన్ గార్దాస్ మనోహర్, డాక్టర్ తిరుపతి, డాక్టర్ సుధాకర్, యాదయ్య, పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, రజనక్ రామచంద్రం, నాగరాజు, సంజీవ్, శ్రీవాసు గోదామము ట్రస్ట్ నిర్వాహకులు నిర్మల్, అవినాష్ బండారి, మహావీర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## గోసేవే ధర్మం.. గోసంరక్షణే మానవత్వం



**తూప్రాన్, ఆగస్టు 27(జనంసాక్షి):**

"మన ధర్మానికి, మానవత్వానికి నిదర్శనం గోవులను కాపాడటం.. వాటిని రక్షించడం.. గోసేవ చేయడం" అని జిల్లా పశువైద్య సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య అన్నారు. గోసంరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఉదయం శ్రీవాసు గోదామము గోశాలలో తూప్రాన్, చేగుంట లయన్స్ క్లబ్‌ల ట్వినింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి డాక్టర్ ఎస్. వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గోశాలలోని గోవులకు, లేగదూడలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ.. గోవులను ఎలా సంరక్షించాలి, వాటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. గోశాలలను ఏర్పాటు చేసి మూగజీవాలకు ఆశ్రయం కల్పిస్తున్న శ్రీవాసు గోదామము నిర్వాహకులను ఆయన అభినందించారు. గో సంరక్షణకు వారు చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

గోశాల ఏర్పాటు పూర్వజన్మ సుకృతం అని తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ మాట్లాడుతూ గోశాలలను ఏర్పాటు చేసి అనాథగా ఉన్న గోవులకు ఆశ్రయం కల్పించడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. విశ్వస్య మాతరః" గోవు విశ్వానికి తల్లి వంటిదని పేర్కొంటూ, గోవు సుఖంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందనే భావన మన సంస్కృతిలో అంతర్లీనంగా ఉందన్నారు. గోసేవ విశిష్టతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని లయన్ డాక్టర్ సిఆర్ జానకిరామ్ అన్నారు. . మన సంస్కృతిని, ప్రకృతిని, రాబోయే తరాల భవిష్యత్తును కాపాడుకోవాలంటే గోసంరక్షణను ప్రతి ఒక్కరూ ఒక యజ్ఞంలా భావించాలని పిలుపునిచ్చారు. "గోవును రక్షిద్దాం -- దేశాన్ని కాపాడుకుందాం" అనే సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి తీసుకెళ్లాలని అన్నారు. గోశాల నిర్వాహకులకు ఉచిత మందుల పంపిణీ. ఈ కార్యక్రమంలో లయన్ బండారు రామ్ ఫణిధర్ రావు, రీజియన్ చైర్మన్ లయన్ జిల్లా రమేష్, జోన్ చైర్మన్ గార్దాస్ మనోహర్, జిల్లా అదనపు పశువైద్యాధికారి డాక్టర్ తిరుపతి, తూప్రాన్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్, సూపరింటెండెంట్ యాదయ్య, తూప్రాన్ లయన్స్ క్లబ్ ట్రెజరర్ లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు రజనక్ రామచంద్రం, నాగరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే శ్రీవాసు గోదామము ట్రస్ట్ నిర్వాహకులు నిర్మల్, అవినాష్ బండారి, మహావీర్, పశుసంవర్ధక శాఖ వి.ఎల్.ఓ రవి, ఎల్.ఎస్.ఏలు రాజిరెడ్డి, రమేష్, తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పొదల్లో విద్యుత్ మృత్యుఉచ్చు.. బుద్దారంలో ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కరవు

**గోపాలపేట, ఆగస్టు 27 (జనంసాక్షి):** గోపాలపేట మండలం బుద్దారం హరిజన వాడతో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, తీగలు దట్టంగా పెరిగి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. పొదల కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు కనిపించకపోవడంతో పాటు వాటి వద్దకు వెళ్లే దారులు సైతం మూసుకుపోయాయి. వర్షాకాలంలో విద్యుత్ పరికరాల చుట్టూ తేమ పెరగడంతో ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు, పశువుల కాపరులు, స్థానికులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు. దట్టమైన పొదల్లో విషసర్పాలు, ఇతర జీవులు సంచరించే ప్రమాదం కూడా ఉందని తెలిపారు.



ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లే మార్గాలు మూసుకుపోవడంతో విద్యుత్ లోపాలు ఏర్పడినప్పుడు సిబ్బంది అత్యవసరంగా అక్కడికి చేరుకోవడం కష్టమవుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. పిచ్చిమొక్కలు, తీగలను వెంటనే తొలగించి, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**వెంటనే తొలగిస్తాం: ఏఈ సుధాకర్**

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని లైన్‌మెన్లకు ఇప్పటికే సూచించామని విద్యుత్ శాఖ ఏఈ సుధాకర్ తెలిపారు. మొక్కలు పెరిగిన ప్రాంతాలను పరిశీలించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు కనిపిస్తే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. "పొదలు, తీగలు తొలగించి రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి. అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి" అని గ్రామస్థుడు పానుగంటి పెద్ద వెంకటేష్ కోరారు.

# SIR-2026పై ప్రజలు చురుగ్గా భాగస్వాములు కావాలి

**రాజాపూర్, ఆగస్టు 27 (జనంసాక్షి):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)-2026 ప్రక్రియను పక్కాగా నిర్వహించేందుకు ప్రజలందరూ చురుగ్గా భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారిణి జి. పద్మజా రాణి పిలుపునిచ్చారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో పోలింగ్ స్టేషన్లు 111, 112, 113, 114 పరిధిలో నిర్వహించిన గ్రామసభకు అదనపు కలెక్టర్, 75-జడ్చర్ల నియోజకవర్గ ఈఆర్ఓ హరిప్రియతో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మజా రాణి మాట్లాడుతూ ఓటర్లందరూ తమ ఓటు వివరాలను స్వయంగా పరిశీలించి నిర్ధారించుకోవాలని సూచించారు. వివరాల్లో తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా ఎన్నికల అధికారులకు తెలియజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సవరణ ప్రక్రియలో పాల్గొని ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్/ఏఈఆర్ఓ రాధాకృష్ణ, సర్పంచ్ రామాకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణ పై అవగాహన సదస్సు

- **అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి**
- **అదనపు కలెక్టర్ శ్రీనివాసులు**

**మక్తల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలోని 14వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు, తహసీల్దార్ సతీష్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ విధానం, నమోదు ప్రక్రియ, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు, స్థానిక ప్రజలకు సమగ్రంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ. రవికుమార్, కౌన్సిలర్ సరిత గోవిందరావు, ఏఎంసీ డైరెక్టర్లు మొహమ్మద్ ఫయాజ్, ఆంజనేయులు, వాకిటి శామ్, బీఎల్ఏలు వాకిటి భాస్కర్, కల్లూరి గోవర్ధన్, బ్యాంక్ మధు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌కు రాఖీలు కట్టిన సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో రాఖీ పౌర్ణమికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, గౌరవం, ఆత్మీయతను చాటిచెప్పే ఈ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యతనిచ్చే సందేశాన్ని రాఖీ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ప్రతి కుటుంబంలో సంతోషం, సౌభ్రాతృత్వం, ప్రేమానురాగాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
కలెక్టర్‌తో ఆత్మీయంగా మాట్లాడటం ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారుల వికాసానికి అంగన్‌వాడీల తోడ్పాటు

- **మాజీ కౌన్సిలర్ నంద కిషోర్ గౌడ్**

**జడ్చర్ల, ఆగస్టు 27 (జనంసాక్షి):** చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయని మాజీ కౌన్సిలర్ నంద కిషోర్ గౌడ్ అన్నారు. గురువారం 13వ వార్డు చైతన్య నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం 11 చిన్న కుర్చీలు, టీచర్ల కోసం 4 పెద్ద కుర్చీలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పిస్తే పిల్లలు ఉత్సాహంగా నేర్చుకుంటారన్నారు. కేంద్రానికి ఏ అవసరం వచ్చినా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కుర్చీలు అందజేసిన నంద కిషోర్ గౌడ్‌కు అంగన్‌వాడీ సిబ్బంది, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా, నాయకులు బోరవెల్లి సాయిరాం, జయరాజ్, శ్రీను మూర్తి, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## 11.కె.వి. మిషన్ భగీరథ

# ఫీడర్ ను పరిశీలించిన విద్యుత్ అధికారులు

**నారాయణపేట ఆగస్టు 27(జనంసాక్షి):** నారాయణపేట మండలం శ్యాసన్ పల్లి మార్గం లో ఉన్న మిషన్ భగీరథ ఫీడర్ లైన్ ను గురువారం స్థానిక ఎస్.ఈ. నవీన్ కుమార్ ఆపరేషన్ డిఈ రాజు నాయక్ లు పరిశీలించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన ప్పుడు వేరోక ఉప విద్యుత్ కేంద్రం నుండి జిల్లా కేంద్రాని కి అదనపు విద్యుత్ సర ఫరా లైన్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ఈ ప్రత్యేక లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. స్థానిక సివిల్- 1 ఫీడర్ కు కలిపేం దుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నారా యణపేట మండలం పేరపళ్ళ ఉప విద్యుత్ కేంద్రాన్ని ఎస్.ఈ. నవీన్ కుమార్ సందర్శించారు. సబ్ స్టేషన్ యార్డు ఆవరణలో పేరిగిన గడ్డిని తోలగించాలని ఆపరేటర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజు నాయక్, గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి, ఎల్.ఐ. రవీంద్ర చారీ, దేవణ్ణ, ఎల్.ఎమ్. గోవింద్ రాజు, ఆర్టిజన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రావి ఆకుపై

# అన్నాచెల్లెళ్ల అనుబంధం...

- **ఆకట్టుకుంటున్న రాఖీ ప్రత్యేక లీఫ్ ఆర్ట్...**

సహజమైన రావి ఆకుపై ఇంత సున్నితంగా అన్నాచెల్లెళ్ల బంధాన్ని ప్రతిబింబించేలా కళను ఆవిష్కరించడం పలువురిని ఆకట్టుకుంటోంది. రాఖీ పండుగ సందర్భంగా ప్రేమకు ప్రతీకగా నిలిచే ఈ లీఫ్ ఆర్ట్ ప్రత్యేకమైన కానుకగా నిలుస్తుందని శివకుమార్ తెలిపారు.
"అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎప్పటికీ ప్రత్యేకమే. ఆ పవిత్రమైన బంధాన్ని ప్రకృతి ప్రసాదించిన రావి ఆకుపై కళారూపంలో చూపించాలనే ఆలోచనతో ఈ ప్రత్యేక లీఫ్ ఆర్ట్‌ను రూపొందించాను" అని లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్ తెలిపారు.

# అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీక.. రాఖీ పౌర్ణిమ

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 27 (జనంసాక్షి):** అన్నా చెల్లెళ్లు అనురాగ బంధానికి అంతులేని గౌరవం కల్పించే పండుగ రాఖీ. దేశ వ్యాప్తంగా శుక్రవారం రక్షా బంధన్ పండుగను వేడుకగా నిర్వహిస్తారు. అన్నా చెల్లెళ్ల ఆత్మీయత, అను రాగాలు వారి వివాహాల అనంతరం కూడా కొన సాగేందుకు ఈ పండుగ తోడ్పడుతుంది. ప్రతి ఏడాది శ్రావ ణమాసం శుద్ధ పౌర్ణమి నాడు ఈ పండుగను జరుపుకుంటారు. అన్నయ్య క్షేమంగా ఉండాలని, అమ్మలా లాలించి, నాన్నలా ఆదరించాలని కాంక్షిస్తూ సోదరి తన అన్నదమ్ములకు రక్ష కట్టి 'నా రక్షణ బాధ్యత నీదే' అంటూ గుర్తు చేస్తారు. జీవితాంతం రక్షణగా నిలుస్తానని మాట ఇస్తూ సోదరుడు తన తోబుట్టువుకు శుభాకాంక్షలు, ఆశీస్సుల తోపాటు కానుకలు ఇచ్చి సంతోష పెట్టడం సంప్రదాయంగా వస్తోంది. ఆడపడుచులు తమ మెట్టింటి నుండి పుట్టింటికి వచ్చి సోదరుల ముంజేతికి రక్షా కడతారు. శుక్రవారం రక్షా బంధన్ సందర్భంగా అనురాగానికి ప్రతీకగా నిలిచే కొందరి ఆప్యాయతలు, ప్రేమానుగారాల గురించి ప్రత్యేక కథనం....

**ఆడపడుచు అంటే.. అమ్మ తర్వాత అమ్మ......**

ఏ నట్టింటనైనా.. కూతురి మువ్వల శబ్దాలు ముద్దుగానే ఉంటాయి. కానీ ఓ ఇంటి కొమ్మకు ముద్ద మందారంగా పూసిన తనకు.. తోడుగా అన్నో తమ్ముడో మరో పువ్వుగా విరబూయాలి. అప్పుడే వారి మమతలు, అలకలు ముద్దులొలికిస్తాయి.. అన్న మీద కోపంతో కాస్త అలిగినా... చాడీలు చెప్పే చెల్లెళ్లను ప్రేమగా మందలించినా.. మళ్లీ తర్వాత కలిసి ఉండటం అన్నాచెల్లెళ్లకే చెల్లుతుంది. తోబుట్టువు క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అన్నదమ్ములకు అక్కాచెల్లెలు వేసి ముడి రాఖీ. ఈ పండుగను ప్రతి ఏడాదీ శ్రావణ మాసంలో జరుపుకుంటారు.

**బిజీ బిజీగా మార్కెట్....**

గత వారం నుంచి రాఖీలు పట్టణాల్లోని టోకు వ్యాపారులకు చేరాయి. అక్కడి నుంచి చిల్లర వర్త కులు కొనుగోలు చేసి ఆయా ప్రాంతాలకు అమ్మకా లకు తరలించారు. మరి కొందరు వ్యాపారులు వాహనాలలో గ్రామాల్లోని దుకాణాలకు చేరవేశారు. ఎప్పటి కప్పుడు రాఖీల తయారీలో విభిన్నత కనిపిస్తోంది. ఇప్పటి వరకు ఫ్యాన్సీ రాఖీలకు ప్రత్యేక గిరాకీ ఉండేది. ప్రస్తుతం రబ్బరు, ప్లాస్టిక్ రాఖీలను ఆదరిస్తున్నారు. మహిళలను ఆకట్టుకునేందుకు రంగురంగుల రాళ్లు, కుందన్ల మెరుపులు, చెమ్కీల జిగేల్, జరీతో తయారు చేశారు. చందనం, ఇతర సువాసన లను వెదజల్లే పూసల రాఖీలు లభిస్తున్నాయి. ఎప్ప టిలాగే వెండి, బంగారం రాఖీలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. మరి కొందరు ప్రత్యేకించి ఆర్డరు పై తయారు చేయిస్తున్నారు.

**మాటల్లో వర్ణించలేనిది.... రేణుక, పెద్ద చల్మెడ.....**



ప్రతి ఆడబిడ్డకు అన్నదమ్ములతో ఉండే బంధం మాటల్లో వర్ణించలేనిది. తల్లిదండ్రులతో సమానంగా ప్రేమాను రాగాలను పంచేది అన్నద మ్ములే. నాపట్ల చూపుతున్న ప్రేమానురాగాలు ఎనలేనివి. నన్ను కంటికి రెప్పలా చూసుకునే సోదరులుండటం ఏదో జన్మలో చేసుకున్న అదృ ష్టంగా భావిస్తున్నా.

**ఏటా రాఖీ కట్టేందుకు వస్తా.... స్రవంతి సంగారెడ్డి....**



మా అన్న అంటే నాకెంతో ఇష్టం మీమిద్దరం స్నేహితుల్లా ఉంటాం. ప్రతి సంవత్సరం రాఖి కట్టడానికి వెళ్తాను. నన్ను ఆప్యాయంగా చూసుకుంటారు. అన్నకు రాఖీ కట్టి దీవెనలు తీసుకుంటా, వచ్చే జన్మలో కూడా ఈ అన్నయ్యకు సోదరిగానే పుట్టాలని కోరుకుంటున్న

**దేవుడిచ్చిన బంధం... పి.వైష్ణవి, సంగారెడ్డి**



సోదరులు ఉండడం దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. నిరంతరం వాళ్లు క్షేమంగా ఉండాలని కోరుకుంటారు. అలాంటపుడే వారు అక్క చెల్లెళ్లకు జీవితాంతం అండగా నిలువగలరు. ఈ పండుగ సందర్భంగా సోదరునికి శుభాకాంక్షలు తెలిపే అవకాశం వదులుకోను.